Registered: TN/PMG(CCR)/39/06-08
Licensed to post without prepayment:
WPP No. 35/06-08
Date of Publication: 1st day of every month. RNI: No. 23593/72

దైవాన్ని ఇతోధికంగా,
పరిపూర్ణంగా, సమగ్రంగా, నిరవధికంగా
ప్రేమించటమే సాధన.
ఆ ప్రేమ, తాదాత్మ్యత దరికి చేరుస్తుంది.

శ్రీమాత



References: Page 2: CWM 1: 264. Pages 5&8-9: The Spr. Sig. Of Flowers: 375-77, CWM 15: 224. Page 7: CWM 4: 166-67. Page 11: CWM 5: 242-43. Page 13: CWM 16: 342-43. Pages 14-15: SABCL 5: 584, FN: CWSA 27: 256. Page 16: Bulletin, Nov. 04: 35.

Published by Pradeep Narang on behalf of Sri Aurobindo Society, Pondicherry - 605001; Editor: Karra Venkateswarlu, Printed by Amiyo Ranjan Ganguli at Sri Aurobindo Ashram Press, Pondicherry - 605001
 Pages 16+2 (supplement)

Rs. 20

గులాబి: దైవము కొరకు ప్రేమ

అఖిల భారత పత్రిక

జనవరి 2007



ఓ ప్రభూ! నీ కొరకు నా ఆకాంక్ష సువికసిత సుపరిమళభరిత సుమధుర గులాబి రూపము తాల్చినది. అర్పణభావముతో చేతులు జోడించి వేడుకుంటున్నాను. పరిమితమైన నా అవగాహ నపరిమితము కావించుము. అస్పష్టజ్ఞానము సుస్పష్టము కావింపుము. సూన్యమైన జడహృ దయాన్ని ఉత్తేజపర్చుము. నా ప్రేమ వ్యర్థమై నచో అర్థవంతము కావించు. అహంకార అజ్ఞా నాంధకార భావములను దివ్యసత్యస్ఫూర్తితో చైతన్యవంతము కావింపుమోయీ! దీని నభి లషించే ఈ 'నేను' అసంఖ్యాక వ్యక్తులలో మరుగుపడి ఉన్న అల్పుడను కాను సుమా! ప్రభూ! తీవ్ర పరిపూర్ణప్రేరణతో ఈ పృథ్వీ తలమంతా నిన్నే ఆకాంక్షిస్తున్నది, స్వామీ!

నా పరిపూర్ణ ధ్యానసమాధిలో అంతా నిరవధికంగా సువిశాలమౌతున్నదయా! ఆహా! ఎంతటి దేదీప్యమాన దివ్యప్రభావైభవంగా సాక్షాత్కరిస్తున్నావు!



శ్రీమాత



గులాబీల ఆధ్యాత్మిక ప్రాముఖ్యత

దైవము కొరకు ప్రేమ

మొక్కల రాజ్యాధిపత్యంలో భగవదర్పణకై ఎన్నెన్ని సుందర సంభావ్యతల సమాహార తోరణాలు !

(గులాబీలు అన్ని రకాలు)

దైవము కొరకు సమగ్రప్రేమ

స్వచ్ఛ, పరిపూర్ణ, నిరంతర ప్రేమ – తిరుగు లేని ప్రేమార్పణ.

(ఏకాంత స్వచ్ఛధవళ గులాబీలు)

దైవము కొరకు ప్రేమగా పరివర్తన కాబడిన గాఢావేశములు

అవి వాస్తవమగు గాక! వాటి సమృద్ధితో (abundance) లోకము సంరక్షింపబడగలదు.

(మధ్యరకం నుంచి పెద్ద రక్తారుణ గులాబీల వరకు)

శ్రీమాత





చైత్యపురుషసాక్షాత్కారానికి ప్రాథమిక మూల సూత్రం వృక్షజీవితంలోనే నేను గమనించాను. నిజం చెప్పాలంటే చైత్యపురుష అభివ్యక్తీకరణే వికసిత పుష్పం.

ఉదాహరణకి గులాబీనే తీసుకోండి. దాని యొక్క గొప్ప, పరిపూర్ణ, రూప, వర్ణ, పరిమళ లావణ్యాలు చైత్యపురుష అనుగ్రహా ఆకాంక్షలను వ్యక్తం చేస్తాయి. ఉషోదయాన వికసించే గులాబీని చూడండి. అది తన దివ్యమైన ఆత్మార్పణను ఆకాంక్షిస్తుంది.

శ్రీమాత





అర్పణ

దైవము ఇచ్ఛగించిన దానినే ఇచ్ఛగించుట అత్యున్నత వివేకము.

(మధ్యస్థపరిమాణం కలిగి గొప్ప పరిమళంతో కూడిన కెంపువన్నె గులాబిజత)

సమ్యక్ సమర్పణ:

దేనినీ విస్మరించని సర్వసమర్పణ.

(చిన్ని కెంపువన్నె గులాబీలు)



పరిపూర్ణ అర్పణ:

తాదాత్మ్యతకు అత్యావశ్యకమైన షరతు.

(మంచి సువాసనతో కూడిన పెద్ద గాఢ కెంపువన్నె గులాబిజత)



రాధ ప్రార్థన

తొలిచూపులోనే నిన్ను నా ప్రభువని, దైవమని తెలుసుకున్నాను. నా నివేదనను స్వీకరింపుమో స్వామీ!
నా ఆలోచనలు, ఆవేశములు, మనోహృదయభావనలు, సంవేదనలు, జీవన సర్వచలితచాలనములు, శరీరములో ప్రతిజీవకణము, ప్రతిరక్తబిందువు – సర్వస్వము – ఏమీ మినహాయింపులేక – అంతయు నీదే స్వామీ! నా నుంచి నీవేమి అభిలషిస్తావో అదే నేను కాగలను. జీవన్మరణములు, సుఖదుఃఖములు, ఖేదమోదములు – ఏది నా కొరకు నీవు నిర్ణయించినా దానిని నేను స్వాగతీకరిస్తాను. నీ వందించిన ఏ పురస్కారమైనా, అది నాకు దైవ పురస్కారమే; బ్రహ్మానందదాయకమే –

శ్రీమాత



...గులాబి పుష్పించినపుడు అది తనకు తానుగా సహజసుందరంగా, సౌందర్యోల్లాసంగా సుగంధాలతో వికసిస్తుంది. తన మనుగడయే తనకు ఆనందం. తన వ్యక్తీకరణలో అది లాభనష్టాలు బేరీజు వేయదు. తన ఉనికి, మనుగడలోనే తనకు స్వతస్సిద్ధమైన ఆనందం. మరి ఇక మనిషి విషయానికి వస్తే – ఏ కొద్దిమందో మినహా – మనసులో కదలికలు మెదలటం మొదలు – తన సౌందర్య, చతురతల నాధారంగా లబ్ధిపొందాలని ప్రాకులాడతాడు. తుచ్ఛమైన ప్రతిఫలాల నాశిస్తాడు. అందువల్లనే చైత్యపురుష దృక్పథంలో మనిషికంటే రోజా పువ్వు శ్రేష్ఠతరము.

...ఒక్క మెట్టు రోజా పుష్పంకన్న పైన ఉండి తెలివిగా, పువ్వు తనకు తానుగా ఏ ప్రేరణా లేకుండా ఎలా బ్రతుకుతుందో, నీవూ అలా బ్రతుకుతే, ఆ బ్రతుకు ఎంతో సౌందర్యవంతంగా ఉంటుంది. బ్రతుకు బ్రతకటం కోసమే – సహజంగా, ఆనందంగా, పువ్వులా – బ్రతకాలి.

శ్రీమాత





...గులాబీనే చూడండి. అది ఒక కేంద్రీకృత నిరతిశయ రూపసౌందర్యం. మానవసృష్టి కాదది. తనకు తానుగా ఏ ప్రేరణ లేకుండా వికసిస్తుంది. దర్శించగలగాలి కాని అందుకాక నిస్సందేహంగా దైవం ఎక్కడ ఉంది! రూపు దాల్చిన – 'తత్వమసి' 'That' అది. 'తత్.' – పేరుతో పిలువలేనిది. వర్ణనాతీతమైనది. సూత్రబద్ధం కానిది. అనుభవైక వేద్యమైనది. Something we can feel and can more and more become. అది శూన్యంలో వ్రేలాడుతూన్నది కాదు. There is nothing but That. ఉన్నది – 'అదే'.

శ్రీమాత



దివ్యగులాబీ

నీలాల నింగిపై సిందూరపురేక, దివ్యగులాబి,
సప్తపారవశ్యవర్ణాల మధురదీప్తి దివ్యానందగులాబి,
మానవ హృదయాకాశంలో ఎగసే అలౌకిక జ్వాల
నామరహిత ఉద్వేగ కుసుమం, మొగ్గతొడిగిన మార్మిక నామము

సత్యశిఖరాలపై పూచిన జ్ఞానప్రసూనం, దివ్యగులాబి,
పరమమైన స్వచ్ఛ అంతరంగ క్రాంతి దర్శనం, దివ్యగులాబి
ఓ నిగూఢరహశ్య స్వర్ణప్రసూనమా! మా భౌతికమానసము నీకు ఆవాసమగు గాక!
అనంతుని శీర్షాన భానుతేజమీవు, లోకాద్భుత దివ్యముహూర్తపు టతిథివి.

దివ్యగులాబీ, వింతకాంతులీనే అనంతుని మహనీయ శక్త్యారుణ ప్రతిమవు.
చీకటిని చొచ్చుకునిపోయే వజ్రకాంతి పరివేషంతో కూడిన, ఓ దివ్యశక్తీ!
మానవేచ్ఛను ప్రభాపూరం కావించు, చూపించు నీ అద్భుత రచనా విన్యాసం,
అమృతత్వానికి ప్రతిరూపం (నీవు) మానవులోని దివ్యవిస్ఫోటనం.

ఓ దివ్యగులాబీ! ఆకృతి దాల్చిన దివ్యకామన నీకు నీల లోహితం అమర్చింది,
ఓ దివ్యజీవన గులాబీ! వర్ణకాంతులీనే పూరేకులతో నిండిన రంగుల సితారువై
మధుర మంజుల మనోహరాకృతి కల్పించు ఈ దేహానికి.
భూ, నాక లోకాల వారధివై మమ్ము కడతేర్చు అమరులుగా.

అనంతుని బుగ్గలపై తారట్లాడే ఆనందపారవశ్య అరుణిమవు, దివ్యగులాబీ,
ప్రేమగులాబీ! చిక్కటి కెంపువు; రగిల్చే గాఢావేశమై
దుఃఖించే పరితాప ప్రకృతి హృదయపు లోతుల్లో నుంచి లేచిరా:
పృథ్వి, అద్భుతునికి (the wonderful) నిలయమై జీవితం ఆనందసమ్మోహనం కావించు.

శ్రీఅరవిందులు

ప్రేమ, అర్పణలకు ప్రతీకగా గులాబీ స్వీకరించబడుతుంది. ఇక్కడ మాత్రం ఆ భావంలో ఉపయోగించలేదు. పుష్పాలలోకల్లా తీవ్రతమమైనదిగా, దివ్యతీవ్రతలు – ప్రేమ, ఆనందకాంతులకు ప్రతీకగా ప్రయోగింపబడినది.

శ్రీఅరవిందులు